విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, ఏప్రిల్ 2023

23న అంబేద్కర్ గురుకుల ప్రవేశపరీక్ష

విశాలాంధ్ర - పగిద్యాల : మండల కేంద్రంలోని లక్ష్మాపురం సమీపంలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 23వ తేదీన ఆదివారం ప్రవేశ పరీక్ష జరగనున్నట్లు లక్ష్మాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకట రమణమ్మ మంగళవారం తెలిపారు. ఉదయం 10, గంటల నుండి 12గంటల వరకు 5వ తరగతికి, మధ్యాహ్నం 2, గంటల నుండి 4-30, వరకు ఇంటర్ ప్రధమ సంవత్సరమునకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంట సమయము ముందుగానే పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని ఆమె తెలిపారు. హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా సమయంలో బ్లూ, బ్లాక్ ఇంకు బాల్ పాయింట్ పెన్నును మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. విద్యార్థులు కచ్చితంగా మాస్కును, శానిటైజర్ను వెంట తెచ్చుకోవాలని ఆమె సూచించారు.

ఆధార్ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని పారుమంచాల గ్రామ సచివాలయం నందు మంగళవారం ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో మంజులవాని ,ఈఓఆర్డి మనీ మంజరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మంజుల వాణి మాట్లాడుతూ గ్రామం లోని ప్రజలు విద్యార్థులు ఆధార్ నమోదు చేయించుకోవచ్చునని ఆమె తెలిపారు. ఆధార్ లోని అడ్రస్ మార్పులు చేర్పులు ఏవైనా తప్పులు మరియు ఆధార్ కు మొబైల్ ఫోన్ నెంబర్ లింక్, బయోమెట్రిక్ నమోదు చేసుకునేందుకు గ్రామ సచివాలయంలో ప్రత్యేక మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎంపీడీవో మంజుల వాణి తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి మనీ మంజరి, పంచాయతీ కార్యదర్శి ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : యువత, నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల్లో రాణిం చాలని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి లు పిలుపు నిచ్చారు. మంగళవారం చాగలమర్రి పట్టణంలోని న్యూబిల్డింగ్స్ కాలనీకి చెందిన నిరుద్యోగి పఠాన్ అనీష్ ఖాన్ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన జెంట్స్ సెలూన్ అండ్ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృధా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ఉపాధి పొందడంతో పాటు మరోనలుగురుకి ఉపాధి చూపించిన వారు అవుతారని అన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య,ముల్లా ఖాదర్ బాషా,ఖాజా రసూల్ ,బబ్లు, నాగేంద్ర ,ఐడియా బాబు ,ఖదీర్ ,అబ్దుల్లా మబూసున్నా,బ్రాందిన్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రవీంద్రారెడ్డి ,రషీద్ ఖాన్, గౌస్, శేషాద్రి పాల్గొన్నారు.

జోన్ 5 సమీక్షలో పాల్గొన్న బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లి : కడపలో జోన్ 5 సమీక్ష సమావేశానికి బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు మండల నాయకులు ఈ సమీక్ష సమావేశానికి హాజరు కావడం జరిగినది.

ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూలు జిల్లా మాంటిస్సోరి హై స్కూల్ నందు ఏప్రిల్ 19 నుండి 26వ తేదీ వరకు జరగబోతున్న పదవ తరగతి మూల్యాంకన విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధులు అంగవైకల్యం, ఊపిరితిత్తుల డయాలసిస్, క్యాన్సర్,గుండె ,కీళ్ల ,నరాల జబ్బులతో సర్జరీలు చేయించుకున్న ఉపాధ్యాయులకు, గర్భం ధరించిన, చంటి పిల్లల గలిగిన, మహిళా ఉపాధ్యాయులకు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్నటువంటి ఉపాధ్యాయులకు, 60 సంవత్సరములు పైబడిన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వవలెనని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి జిల్లా విద్యాశాఖ అధికారి గారిని డా.వి.రంగా రెడ్డి గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు.అవసరం అయితే కర్నూలు జిల్లాకు ఆనుకొని ఉన్న నంద్యాల జిల్లాలోని మిడ్తూరు,నందికొట్కూరు, పగిడా ల,గడివేముల, డోన్ మండలాల నుండి కూడా వారి అంగీకారంతో మూల్యాంకన విధులకు తీసుకోవాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా లోని సర్దుబాటు ఉపాధ్యాయులను కూడా స్పెషల్ అసిస్టెంట్ లాగా ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోవిందు, గోవింద్ నాయక్, శాంతమూర్తి,కృష్ణుడు,శ్రీధర్,సుధీర్ నాగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

కూలీలు కొలతలు ప్రకారం పని చేయాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనిచేయాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు పని జరిగే ప్రదేశంలో నాలుగు గంటల పనిచేయాలని ఎంపీడీవో మంజుల వాణి ఉపాధి కూలీలకు సూచించారు. మంగళవారం మండ్లం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆమె పరిశీలించారు. ముందుగా ఉపాధి కూలీలు పనులు సరైన కొలతల ప్రకారం చేస్తున్నారా లేదా అని తనకి చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలకు కనీస వేతనం 272 రూపాయలు పడాలంటే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పని చేయాలని ఆమె అన్నారు. ఎవరైనా మాస్టర్లో అవకతవకలకు పాల్పడితే ఆన్లైన్లో వెంటనే ఏ గ్రూపు వారుఆ పని చేశా రో వెంటనే తెలుస్తుందని, అలా తప్పు చేసిన గ్రూపు వారిపై చర్యలు తీసుకుంటామని ఉపాధి కూలీలకు ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సబితా రాణి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని బోడెమ్మనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మనోజ్ రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన జిల్లా స్థాయిలో ఆళ్లగడ్డ భారతి విద్యా మందిరంలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, పిఈటి చిన్న మౌలాలి, ఉపాధ్యాయులు దక్షిణామూర్తి, కృష్ణారెడ్డి, శ్రీదేవిలు మనోజ్ ను అభినందించారు.

సిబ్బంది సూచించిన కొలతల మేరకు కూలీలు పనులు చేయాలి

విశాలాంధ్ర - రుద్రవరం : ఉపాధి హామీ పథకంలో కూలీలు అధికారులు సూచించిన కొలతల మేరకు పనులు చేస్తే 272 రూపాయలు వేతనం అందివ్వ డం జరుగుతుందని ఎంపీడీవో మధుసూదనరెడ్డి అన్నారు. మంగళవారం మండల ంలోని చిన్న కంబలూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఆయన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మేటీలు తప్పనిసరిగా పని ప్రదేశంలో కూలీలు పనులు చేసే సమయంలో 2ఫోటోలను పంపించాల న్నారు. ఎండ వేడిమి అధికంగా ఉండ డంతో కూలీలు ఉదయం 6 గంటలకు వెళ్లి 10 గంటలకు తిరిగి ఇంటికి చేరుకోవాలని అన్నారు. ఉపాధి సిబ్బంది సూచించిన కొలతల మేరకు కూలీలు పనులు చేస్తే ప్రభుత్వం అందించే 272రూపాయలు అందివ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన గ్రామం లోని సచివాలయాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని అన్నారు. సచివాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది తప్ప నిసరిగా సమయపాలన పాటించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈయన వెంట ఈసీ సుబ్బన్న, ఏపీవో ప్రతాప్ ఉన్నారు.

వరుస చోరీలు... బెంబేలెత్తుతున్న ప్రజలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో వరుస చోరీల ఘటనలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దొంగలు ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్నారు. ఇళ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతుండడంతో పాటు ఇండ్ల ముందున్న నీటి పంపుమోటర్లు, ఇండ్ల ఆవరణంలో ఉన్న గ్యాస్ సిలిండర్లు ఇతర విలువైనవస్తువులను అందిన కాడికి చోరీలకు పాల్పడుతున్నారు. సోమవారం అర్ధరాత్రి స్థానిక పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలోఉన్న రామకృష్ణారెడ్డి ఆటో ఫైనాన్స్‌లోకి గుర్తుతెలియని వారు వెళ్లి చోరీ యత్నం చేశారు. గది తాళన్ని అక్సాబ్లేడుతో కోసి,బీరువాను పగలగొట్టి డబ్బు కోసం వెతికారు. నగదు లేకపోవడంతో అక్కడి నుండి దొంగలు వెళ్లిపోయారు.అమరావతి పెట్రోల్ బంకు సమీపంలో కృష్ణయ్య ఇంటి ఆవరణంలోని రెండు గ్యాస్ సిలిండర్లు ఇతర విలువైన వస్తువులను గుర్తు తెలియని దుండగులు ఇటీవల చోరీ చేశారు. పోలీసుల నిఘ వైఫల్యం కారణంగానే వరు స చోరీలు ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. 15నెలల కిందట మండల కేంద్రంలోని ఓ టీచర్ ఇంట్లో దొంగలు పడి 40తులాల బంగారాన్ని చోరీకి పాల్పడిన కేసును నేటి వరకు పోలీసులు ఛేదించలేదు.

వచ్చే ఎన్నికల్లో పాలక ప్రభుత్వాలను సాగనంపుదాం

విశాలాంధ్ర - మహానంది : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోద్మాన బీజేపీ నుండి భారతదేశాన్ని, దేశ ప్రజలను కాపాడుకుందాం అని సీపీఐ నాయకులు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)జాతీయ సమితి ఆదేశాల మేరకు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా మహానంది మండలం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పాదయాత్ర నిర్వహిస్తూ మంగళవారం ప్రచారం నిర్వహించడం జరిగింది. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం బీజేపీ పరిపాలనలో ప్రమాదంలో పడిందని అన్నదమ్ముల కలిసిమెలిసి ఉండవలసిన దేశ ప్రజల మధ్య బిజెపి, ఆర్ఎస్ఎస్ కూటమి మత విద్వేషాలను చిచ్చు రాజేస్తుంది. అని ప్రజల సంపదగా ఉన్న బ్యాంకులను, ప్రభుత్వ రంగ పరిశ్రమలని, ఓడరేవులని, ఆఖరికి వ్యవసాయం సైతం కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుంది.పైగా మరింత వేగంగా దేశంలోని అడవులను, భూములను, విద్యుత్ ప్రాజెక్టులను గనులను కార్పొరేట్ వ్యక్తులకు ఆయన అంబానీ ఆధానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారు. బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్. సీపీఐ మండల కార్యదర్శి. వీరప్ప. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి. నాగరాముడు.ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు.సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఆర్. సామేలు సీపీఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బనగానపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ పిలుపులో భాగంగా ఐదవ రోజు బనగానపల్లె పట్టణంలో మండల కార్యదర్శి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె సిపిఐ పార్టీ ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శివయ్య, నంద్యాల గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగ్ రాముడు, ఎరుకల శివ, ఖాదర్, బనగానపల్లె ఏఐటీయుసి అధ్యక్షుడు కుళాయి స్వామి పాల్గొన్నారు.

ఆత్మకూర్ టౌన్ : మోదీని గద్దె దింపితేనే దేశానికి రక్షణ అని, అందుకోసం ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ లౌకిక శక్తులను ఏకం చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి కె.శ్రీనివాసులు, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసురత్నం,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రణధీర్, నాయకులు రజాక్, స్వాములు, సురేంద్ర, రామ్ నాయక్, నాగేశ్వరరావు, సద్దాం, శివ, మహమ్మద్, వీరన్న, శివుడు, రమణ, రాజు, రఫిక్, రైట్, మియాసా, మా భాష, ఏఐటీయుసి అధ్యక్షులు అతావుల్లా, మహిళా సమైక్య నాయకురాలు స్వాతి, తాజుద్దీన్, ముత్తు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా సిపిఐ,సిపిఎం దేశవ్యాప్తంగా ప్రచార జీపు జాతర పిలుపులో భాగంగా మంగళవారం పారమంచాల గ్రామంలోకి జీపు జాతర చేరుకుంది. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు ఎం కర్ణ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, నాయకులు భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, పకీర్ సాహెబ్ ,గోపాలకృష్ణ, వేణుగోపాల్, జయ రామిరెడ్డి, మదర్, మదర్సా, రైతు సంఘం నాయకులు రసూల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పాణ్యం : మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ నందు విద్యాధికారి కోటయ్య ఆధ్వర్యంలో రెండవ దశ నాడు నేడు పనుల పురోగతిపై హెడ్మాస్టర్లు అందరికీ సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. వీరితో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు కూడా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ కోటయ్య మాట్లాడుతూ ముందుగా మన బడి నాడు నేడు గురించి, ఏ విధంగా పనులు చేయాలి ఎంఈఓ కోటయ్య వివరించారు ,అంతేకాకుండా ముందుగా తరగతి గదులు, మరమ్మతులు,మరుగుదొడ్ల సంబంధించినటువంటి పనులు త్వరగా పూర్తి చేయాలని తెలియ జేయడం జరిగింది. ఎంఈఓ కోటయ్య , పొదుపు ఏపీఎం ప్రసాదు, నాడు నేడు హెడ్మాస్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిఆర్పిలు, ఎంఐఎస్,మెసెంజర్ లు పాల్గొనడం జరిగింది.

అక్రమ కట్టడాలను ఆపాలి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలో భూ కబ్జాలు ఎక్కువ య్యాయని,ఈ భూకబ్జా బకాసురులు తమ తమ రిజిస్ట్రేషన్ మార్చుకుని వీటిని ఇండ్ల స్థలాలుగా చేసి లక్షలకు అమ్ముకొని లక్షలు దండుకుంటున్నార. మంగళవారం ప్రచార బేరి భాగంలో సీపీఐ 54 సర్వే నెంబర్ సందర్శించడం జరిగినది. ఈ 54 సర్వేలోఇదివరకే అక్కడ ఉన్న మెకానిక్లకు వారందరికీ ఆటోనగర్ కోసం అని చెప్పేసి అందరికీ పట్టాలి ఇవ్వడం జరిగినది. ఈ పటాలు ఇచ్చిన స్థలాన్ని ఇప్పుడు భూకబ్ జాదారులు ఆక్రమించి దానిపైన అక్రమ కట్టడాలు కడుతున్నారు. ఇకనైనా అధికారులు కళ్లు తెరిచి ఎక్కడైతే భూ బకాసుర్లు కబ్జాలు చేసి భూములపైన అక్రమ కట్టడాలు కడుతున్నారో వాటన్నిటిని ప్రభుత్వ ఆధీనంలోనికి తీసుకొని గూడు లేని నిరుపేదలకు ఆ స్థలాలను పంచి వారికి ఒక గూడు నిర్మించాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. సీపీఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఏ. శివయ్య డి.శివ బాల కృష్ణ, కాలింగ్ రాముడు, సీపీఐ నాయకులు శివ నాగయ్య, ఖాదరు,కుళాయప్ప, ఏఐటీయూసీ నాయకులు కుళాయి స్వామి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవలోనే నిజమైన సంతృప్తి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : సేవలోనే నిజమైన సంతృప్తి ఉందని స్ఫూర్తి సేవ సమితి అధ్యక్షుడు సీసంగుంతల మధు అన్నారు. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్ధనలు, కఠినమైన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, పలు సందేశాలతో సాగుతుందని, మానవులను కష్టాల నుంచి కాపాడేందు కు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోందని వ్యాపారవేత్త శేషావలి శెట్టి, మరియు స్ఫూర్తి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సీసంగుంతల మధు అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని కర్నూలులో స్థిరపడ్డ డోన్ వాసి శేషావలి శెట్టి సహకారంతో స్ఫూర్తి సేవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో కొంతమంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. రంజాన్ సందర్భంగా నిరుపేద ముస్లింలకు కొత్త బట్టలు పంపిణీ చేసిన దాత శేషావలిని పలువురు అభినందించారు. సంస్థ సభ్యులు హుమయున్, అంజి యాదవ్, జగదీష్, యర్రగుంట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని పలు గ్రామ సచివాలయాలను ఎంపీడీవో సుబ్బరాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆయన అంకిరెడ్డి పల్లి 1, 2 బందర్ల పల్లి, తుమ్మలపెంట, గోరుమాను పల్లి, పెట్నికోట గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు.సిబ్బంది హాజరు పుస్తకమును ఆధారం చేసుకుని బయోమెట్రిక్ అటెండెన్సుపరిశీలిం చారు. ఎస్ డి జి సర్వే ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు బయోమెట్రిక్ అటెండెన్స్ స్కూల్ ఇన్స్పెక్షన్స్ తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బందార్లపల్లి గ్రామ సచివాలయంలో ప్రారంభమైన ఆధార్ డాక్యు మెంట్ అప్డేషన్ స్పెషల్ క్యాంప్‌ను పరిశీలించారు. పంచాయతీ కార్య దర్శులు శివకుమార్, పుల్లయ్య, కాసిం,సింధుజ, డిజిటల్ అసిస్టెంట్లు రవి కిరణ్ రెడ్డి, సేవ్య నాయక్, సురేంద్రబాబు పాల్గొన్నారు.

భూకబ్జాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలో కోట్ల రూపాయల విలువైన రామకృష్ణ విద్యాలయం ఆట స్థలం ఆక్రమణకు గురవుతుందని తెలిసి ఆ స్థలాన్ని సీపీఐ బృందం మంగళవారం పరిశీలించింది. ఈ బృందంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, సీపీఐ ఆళ్లగడ్డ తాలూకా కార్యదర్శి భాస్కర్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీకి 1966లో నివర్తి వెంకట సుబ్బయ్య శ్రీనివాస హౌసింగ్ పేరిట లేవుట్ చేసినప్పుడు రామకృష్ణ హైస్కూల్లో విద్యాభ్యాసం చేస్తున్న పిల్లలకు 1ఎకరా 96 సెంట్ల భూమిని ఆటస్థలంగా కేటాయించడం జరిగిందని, అప్పటి నుండి ఆట స్థలంగా ఉన్న ఆ స్థలంలో 2006 సంవత్సరంలో రైతు బజారుగా ఉంటే హైకోర్టు ద్వారా ఖాళీ చేపించి మున్సిపల్ అధికారులకు ఆ స్థలాన్ని అప్పజెప్పడం జరిగిందన్నారు. కానీ గత వారం రోజులుగా అధికార పార్టీగా ఉన్న నాయకుడు ఆ స్థలాన్ని లీజుకు తీసుకున్నాడని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తుంటే ఉన్నపలంగా మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా మున్సిపల్ అధికారులు ఆ స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించడం, వైయస్సార్, టీడీపీ పార్టీల కు చెందిన నాయకులు ఆ స్థలం కోసం ఘర్షణ వాతావరణం చోటు చేసుకునే విధంగా విమర్శలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యేగా నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఏ ఒక్కరికి ఒక సెంటు స్థలం ఇవ్వలేదని, పట్టణంలో వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలు భూకబ్జాలు జరుగుతున్నా పట్టించుకోని అధికార పార్టీ, ప్రతిపక్ష నాయ కులు నేడు ఆ స్థలంపై విమర్శ, ప్రతి విమర్శలు చేసుకోవడం విచారకరమని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీకి సంబంది ంచిన నాయకులే కోట్లు సంపాదించుకుంటున్నారని, పేదవాడికి ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. పట్టణంలో గతంలోనే అంబేద్కర్ భవనం ఏర్పాటు చేస్తామని నాయకులు హామీ లిచ్చారని ఆ హామీ నేటి వరకు అమలు కాలేదని, నంద్యాల జిల్లా అయిన తర్వాత జిల్లా సెంటర్లో ప్రెస్ క్లబ్ కూడా లేదని వివాదమున్న ఆ స్థలంలో అంబేద్కర్ భవనము-ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలా కాకుండా మున్సిపల్ అధికారులు ఆ స్థలం చుట్టూ కాంపౌండ్ కట్టించి అధికార పార్టీ నాయకులకు, మరెవరినా గాని లీజుకివ్వాలని చూస్తే ఆ స్థలంలో ఎర్రజెండాలు పాతి ప్రెస్ క్లబ్, అంబేద్కర్ భవనం నిర్మాణానికి సీపీఐ సహకారం అందించి పూర్తి చేస్తామని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

వాటర్ ప్లాంట్‌ను తొలగించండి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉండే ఎంపి నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ పంచాయతీ పరిధి నుండి తొలగిం చాలని ఆ గ్రామ సర్పంచ్ నేట్ల మహేశ్వరి కోరారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్‌కు విద్యుత్ బిల్లును గ్రామపంచాయతీ నుండి తీసుకుంటున్నారని ఇందుకోసం సుమారు ఇప్పటివరకు లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిధులనుండి కట్టారన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ విద్యుత్ బకాయిలు గ్రామపంచాయతీ పరిధి నుండి తీసుకుంటే ఉచితంగా నీటిని గ్రామ ప్రజలకు అందించాలన్నారు.కాని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిందెకు ఐదు రూపాయలు చొప్పున వసూలు చేస్తూ విద్యుత్ బకాయిలు కూడా చెల్లించకుండా సొంతంగా వాడుకుంటు న్నారని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ ఆర్థిక సంఘం నిధులతో విద్యుత్ బకాయిలను నేటికీ చెల్లిస్తున్నామన్నారు. ఇప్పటివరకు సుమారు రూ 6లక్షల పైన వాటర్ ప్లాంట్ కే చెల్లిస్తే గ్రామ అభివృద్ధికి కుంటుపడుతుందని ఆమె తెలిపారు. మినరల్ వాటర్ ప్లాంట్‌కు ఉండే విద్యుత్ కనెక్షన్ తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారు లకు తీర్మానం చేసి పంపించిన వారు తొలగించకుండా పంచాయతీ ఆర్థిక సంఘం నిధులలో చెల్లించాలంటున్నారన్నారు. స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకుంటే ఉన్నతాధికారులదృష్టికితీసుకెళ్లడంజరుగుతుందని ఆమె తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నందికొట్కూర్ : వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో అర్హులం అందరికీ జగనన్న సంక్షేమ పథకాలును అందజేయడం జరుగుతుందని దామ గట్ల సర్పంచ్ మాధవరం సుశీలమ్మ అన్నారు. మంగళవారం నందికొట్కూరు మండల పరిధిలోని దామగట్ల, అల్లూరు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు అల్లంపూర్ రవి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రవేశపెట్ట సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ఉన్న అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో దామగట్ల వైసిపి నాయకులు యేసు రత్నం, సంజన, అల్లూరు వైసిపి నాయకులు పాపన్న, శేఖర్, చిన్న రాయుడు, శ్రీనివాసులు, మద్దిలేటి, పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనాజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా ఆల్మేవా గౌరవ అధ్యక్షులు అబులైస్, జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, అసోసియేట్ అధ్యక్షులు డా. జఫ్రుల్లాల ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో అవసరార్దులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్స్ నబీరసూల్, మహమ్మద్ గౌస్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ జాకీర్ హుస్సేన్, సమాచార శాఖ ఉద్యోగి ఆసిఫ్ అహ్మద్, మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ జాకీర్ హుస్సేన్, మునీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే మైనారిటీ ఉద్యోగస్తులు స్వచ్చందంగా వారి జాకాత్ సొమ్ము నుండి ఆన్లైన్ ద్వారా 1,84,000 పంపించగా ఈ సొమ్ముతో అందరితో పాటు బీదవారు కూడా రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకొనుటకు కావలసిన రూ 467/- విలువచేసే సరుకులు కలిగిన 390 రంజాన్ తోఫా కిట్లు తయారుచేసి పంపిణీ చేశామన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు, అవసరార్దులకు గుర్తించి వారి ఇళ్లకు చేరవేస్తారన్నారు.

ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి మన వైద్య ఆరోగ్య సేవలు అందించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీశైలం జగద్గురు మఠం నందు ఆత్మకూరు డివిజన్ పరిధిలోని శ్రీశైలం, సున్నిపెంట, బైర్లూటి, కొట్టాల చెరువు, కొత్తపల్లి, గోకవరం పాములపాడు ఎర్రమటం నందికొట్కూర్ ఆత్మకూరు నందు వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ ఎం,హెల్త్ వెల్నెస్ సెంటర్ లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ లకు రివ్యూ మీటింగ్ ను నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ కాంతారావు నాయక్, డిఐఓ ప్రభావతమ్మ, నంద్యాల జిల్లా డి టి సి డి ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, నంద్యాల డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత, నంద్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ రివ్యూ మీటింగ్ నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి మన వైద్య ఆరోగ్య సేవలు అందించాలని విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి /సి హెచ్ ఓ లు తమ హెడ్ క్వార్టర్లలో ఉంటూ తమ వైద్య ఆరోగ్య సేవలను అందించాలని తెలిపారు. పి హెచ్ సి కొత్తపల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఈ బాలకృష్ణయ్య , టీవీ యూనిట్ ఆత్మకూర్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య, శ్రీరాములు నాయక్ ఆరోగ్య కార్యకర్త , విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఏఎన్ఎంలు హెల్త్ వెల్నెస్ సెంటర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని అయ్యపురెడ్డి నగర్ నందు నూతనంగా నిర్మించిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మే నెల 3తేదీ నుంచి 7వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బళ్ళాని సత్యనారాయణ , కార్యదర్శి దొంత జ్యోత్స్న మాట్లాడుతూ ఈ మహోత్సవ కార్యక్రమానికి వెలుగోడు పరిసర ప్రాంత ప్రజలంతా పాల్గొని పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : ప్రతి ఒక్కరూ ఆధార్ సెంటర్కు వెళ్లి మీ యొక్క ఈకేవైసీ, ఆధార్ డీటెయిల్స్ అప్డేషన్ అలాగే ఫోన్ లింకు చేసుకోవాలని ఎంపీడీవో ఏసీ రాముడు అన్నారు. మండల కేంద్రమైన సిబెళగల్‌లోని ఒకటవ సచివాలయం, పోలకల్ గ్రామంలోని మూడవ సచివాలయంలో ఆధార్ సెంటర్లు పనిచేయుచున్నవి కావున మండల పరిది లోని ప్రజలందరూ కూడా ఆయా ఆధార్ సెంటర్ లకు వెళ్లి మీ యొక్క ఈ కేవైసీ అలాగే ఆధార్ డీటెయిల్స్ అవుడేషన్ చేసుకోవడం ఫోన్ లింక్ చేసుకోవడం గానివి టువంటి ఆధార సంబంధిత సేవలైన కూడా సచివాలయాల్లో చేయించుకోవడానికి వీలుగా రెండు ఆధార్ సెంటర్ల్ పనిచేస్తున్నాయని కావున ప్రజలు కచ్చితంగా వినియోగించు కోవాలన్నారు. 18,19,20తేది వరకు, 26,27వ తేదీల్లో కూడా ఈ ఆధార్ సెంటర్స్ పని చేస్తాయి. ప్రజలందరూ దీన్ని తప్పకుండా వినియోగించుకోవాల్సిందిగా మండల అభివృద్ధి అధికారి తెలియజేశారు.

రెగ్యులర్ తహశీల్దార్‌ను నియమించాలి

విశాలాంధ్ర, - పెద్దకడబూరు : మండలానికి రెగ్యులర్ తహశీల్దార్ ను నియమించాలంటూ సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, కమిటీ సభ్యులు రాజు మాట్లాడుతూ మండలానికి గత సంవత్సరం నుంచి రెగ్యులర్ తహశీల్దార్ లేదన్నారు. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రెగ్యులర్ తహశీల్దార్ లేకపోవడంతో డిప్యూటీ తహశీల్దార్ అక్రమాలకు అంతులేకుండా పోతుందని ఆరోపించారు. ప్రజలు ఏదైనా అడిగితే ఆర్ఐకి, వీఆర్వోకు, సీనియర్ అసిస్టెంట్‌కు రెఫర్ చేస్తానని కాలయాపన చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ నాయకులను కూర్చోబెట్టి పనులు వెంటనే చేస్తున్నారని, సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. డిప్యూటీ తహశీల్దార్‌కు పనులపై అవగాహన లేదని, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఏది చెపితే అది వింటున్నారని తెలిపారు. తక్షణమే జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పై చర్యలు తీసుకోవాలని, మొత్తం రెవెన్యూ కార్యాలయాన్ని ప్రక్షాళన చెయ్యాలని లేకపోతే లంచాలకు నిలయంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా సబ్ కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జాఫర్ పటేల్, నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, రఫిక్, రామాంజనేయులు, గోపాల్ పాల్గొన్నారు.

వరి గడ్డికి పెరిగిన డిమాండ్

విశాలాంధ్ర- హొళగుంద : మండలంలో ఆయకట్టు రైతులు ఎల్ఎల్సీ బోరు బావుల కింద వరి పంటను పండించారు. రబి సీజన్లో రైతులు వరి పంటను వేశారు. కోత దశలో ఉన్న వరి పంటను రైతులు చైన్ మిషన్లు టైర్ మిషన్ల ద్వారా వరి పంటనుకోస్తున్నారు. పశువుల యజమా నులు రైతులు దూరప్రాంతాల నుండి వచ్చి వరిగడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్లు బొలెరో వాహనాలు ఎద్దుల బండిల ద్వారా తమ స్వగ్రామాలకు తరలిస్తున్నారు. వరిగడ్డి ఎకరా వెయ్యి నుండి 2000 ప్రకారంగా కొనుగోలు చేస్తున్నామని అలాగే ట్రాక్టర్ బాడుగ అదనంగా చెల్లించి పశువులకు మేత సేకరణ చేయడం జరుగుతుందని పశువుల యజ మానులు పేర్కొన్నారు. చిప్పగిరి, మద్దికేర గోనెగండ్ల,ఆస్పరి తదితర మండలాల రైతులు వరిగడ్డిని కొనుగోలు చేసి వాహనాల ద్వారా తీసుకు వెళుతున్నారు వరిగడ్డి వాహనాల రాకపోకల వల్ల తీవ్ర అంతరాయం కలుగుతున్నదనీ ప్రజలు ఆరోపించారు. రబి సీజన్లోని వరిగడ్డి ఎంతో నాణ్యతగా పౌష్టికంగా పశువులకు ఆహారంగా ఉంటుందని పశువుల యజమానులు రైతులు పేర్కొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే అవసరం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసర మని. విఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రశాంతి అన్నారు. మంగళవారం యూనివర్సల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కె.వి.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ ఈ రోజుల్లో మహిళలు కరాటే ఊషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో పాటు ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుందన్నారు. కలర్ బెల్టులు సాధించిన విద్యార్థినీలకు బెల్టులు ప్రధానం చేశారు.కాలేజీ లెక్చరర్స్ డాక్టర్ ఎస్.సునీత.డాక్టర్ బి.ధనుశ్రీ.ఏ జయలక్ష్మి బి లత.విజయలక్ష్మి మాస్టర్ టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని దీవించండి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు మండలం కె.మార్కా పురం గ్రామంలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు,కల్లూరు మండల జడ్పీటీసీ ఆల ప్రభాకర్ రెడ్డి,ఎంపీపీ శారద, గ్రామ సర్పంచ్ ఘన మద్దిలేటి,ఉప సర్పంచ్ కళ్ళు మద్దిలేటి,సల్కాపురం సర్పంచ్ మద్దిలేటి, పాల్గొన్నారు.

శోకసంద్రంలో తెర్నేకల్

విశాలాంధ్ర - దేవనకొండ : భర్త వర్ధంతి కోసం వస్తుంటే తానుకుడా

కాలగర్భంలో కలుస్తానని ఊహించని ఘటన. విషాదం వెక్కిరించిన్నట్లు ప్రమాదంలో తనువు చాలిస్తానని ఊహించని ఘటన. మాజీ ఎమ్మెల్యే నీరజా రెడ్డి హైదరాబాద్ నుండి భర్త పాటిల్ శేషిరెడ్డి వర్థంతి కోసం వస్తుండగా కారు ప్రమాదానికి గురైంది. మంగళవారం తనభర్త వర్థంతి రోజే ఆమె స్వగ్రామం తెర్నేకల్‌లో అంత్యక్రియలు జరుగుతుంటే కుటుంబ సభ్యులు, అభిమానులు ,గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి.

రైతుల అభ్యున్నతి ధ్యేయం

విశాలాంధ్ర - చిప్పగిరి : రైతుల అభివృద్ధితోపాటు బెల్డోన పరపతి సహకార సంఘం అభివృద్ధికి కూడా కృషి చేస్తానని బెల్డోన పరపతి సహకార సంఘం అధ్యక్షులు దేగుల హాల్ మల్లికార్జున అన్నారు. మంగళవారం బెల్డోన పరపతి సహకార సంఘం కార్యదర్శి హరికృష్ణ అధ్యక్షతనలో నూతన సొసైటీ చైర్మన్ మల్లికార్జున పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని సొసైటీ సీనియర్ ఇన్స్పెక్టర్ రామరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బెల్డోన సొసైటీ అధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆశీస్సులతో సొసైటీ పరిధిలోనే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అధ్యక్షులు మల్లికార్జున్‌తో పాటు డైరెక్టర్లుగా రంగస్వామి, రామాంజినప్ప బాధ్యతలు చేపట్టారు. మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ నారాయణ, మాజీ సొసైటీ డైరెక్టర్ నాగార్జున, దామోదర, మంజునాథ్, మణికంత, బాలాంజనేయులు, సిద్ధరుడా , పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని అమ కతాడు గ్రామంలో వెలసిన వీరబ్రహ్మేంద్ర, గోవిందమ్మ మహోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ నాయకుడు కె వీరభద్రుడు మాజీ సర్పంచ్ జానకి రాముడు, విద్యా కమిటీ చైర్మన్ వెంకటరాముడు మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొన్నందుకు 32జట్లు వచ్చాయ న్నారు. మొదటి బహుమతి దాత కె వీరభద్రుడు 20వేలు, రెండవ బహుమతి దాత సర్పంచ్ జడల సర్వేశ్వరి 15వేలు, మూడవ బహుమతి దాత వెంకటేశ్వర్ రెడ్డి కుమారుడు కిట్టు 10వేలు, నాలుగవ బహుమతి దాత వడ్డే షేక్షావలి 5వేలు ప్రకటించారు.

సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : ప్రస్తుత ప్రభుత్వంలో గ్రామ సర్పంచులు ఉత్సవ విగ్రహముల ఉండిపోయారు తప్ప గ్రామాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకో లేదని టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ దృష్టికి తీసు కొని వెళ్లారు. మంగళ వారం ఆలూరు నియో జకవర్గంలోని దేవన కొండ యువగళం పాదయాత్రలో భాగంగా చిప్పగిరి మండల పరిధిలోని కుందన గుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం సర్పంచుల సమస్యలు పరిష్కరించాలని టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ వివరించారు.

CHANGE OF NAME & ADDRESS

I mahaboob basha (old name & address) s/o katike shaik ahamed, HNo.8/337 gowlipet, adoni, kurnool dist,A.P(old address) HNO.8/314-1 gowlipet, adoni-518301, kurnool dist.A.P (New address) hereby state that I have changed my name mahaboob basha(old name)To katike mahaboob basha (new name) and known as katike mahaboob basha, and known as Adress Katike shaik ahamed ,HNO;8/314-1

టీడీపీలో వర్గపోరుకు యువగళంతోనైనా బ్రేక్ పడేనా ?

▸వర్గాలుగా ఏర్పడి పోటాపోటీగా తమ్ముళ్ల ఫ్లెక్సీలు

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని నియోజకవర్గం టీడీపీలో నెలకొన్న వర్గపోరు యువగళం పాదయాత్రతోనైనా బ్రేక్ పడుతుందో లేదో చూడాలి మరి. ఈ నెల 20, 21 ,22వ తేదిల్లో ఆదోని నియోజకవర్గంలో లోకేష్‌బాబు పాదయాత్ర సాగునుంది. టీడీపీలో మీనాక్షినాయుడు వర్గం వర్సెస్ మదిరె భాస్కర్‌రెడ్డి వర్గ విభేదాలు జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి చేరి చాలా రోజులైనప్పటికి, పార్టీ అధిష్టానం వర్గపోరు సమస్యను పరిష్కరించలేదు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు తర్వాత ప్రధాన నాయకులైన మదిరె భాస్కర్‌రెడ్డి,మాన్విదేవేంద్రప్ప, గుడిసె కృష్ణమ్మ, బసాపురం రామస్వామి, ఫకృద్దీన్, సాదీరవూఫ్, శ్రీరాములు ఒక వర్గంగా ఏర్పడి, అధిష్టానం మనలో ఎవరికి అవకాశం ఇచ్చిన మనమంత కలిసి ఆదోని కోటపై టీడీపీ జెండా ఎగురవేద్దామని ఒకేమాటపై వుంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు,లోకేష్‌బాబు,రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడులను కలిస్తూ మాలో ఎవరికైనా అవకాశం ఇవ్వాలని ఇప్పటికే చాలాసార్లు కలవడం జరిగింది. ఎన్నడూ లేని విధంగా ఆదోని టీడీపీ టిక్కెట్ కోసం ఇప్పటి వరకు దాదాపు 13మంది తమ బయోడేటాలను అధిష్టానానికి పంపి గుట్టు చప్పుడు కాకుండ టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నట్లు సమాచారం. ఆదోని నియోజకవర్గంలో ముస్లీం మైనార్టీలు అధికంగా వున్నారని, చట్ట సభల్లో ఆదోనిని నుండి ముస్లీం మైనార్టీలకు అవకాశం కల్పించాలని ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసి 17వేల ఓట్లు సాధించిన ఉమ్మీ సలీం కూడ ఆదోని టిక్కెట్ కోసం ప్రయత్నాలు మొదలు పెట్టి నట్లు సమాచారం. యూత్‌లో మంచి ఫాలోయింగ్ వున్న మదిరె భాస్కర్‌రెడ్డి తమ్ముని కుమారుడు శరణ్‌కుమార్‌రెడ్డి కూడ యువతకు అవకాశం ఇవ్వాలని ఇంతకు ముందు లోకేష్ బాబును కలవడం జరిగింది. ఆదోని టీడీపీ టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తుండడం, పార్టీలో వర్గ విభేదాలు, గ్రూపులతో తమ భుజాలపై జెండాను మోసే కార్యకర్తలు అధిష్టానం చొరవ చూపి సమస్యను పరిష్కరించి పార్టీని పటిష్టం చేయాలని కోరుతున్నారు. పార్టీలో జరుగుతున్న అన్ని విషయాలను తెలుసుకున్న అధిష్టానం సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదోనని పార్టీయే తమ ప్రాణంగా భావించే కార్యకర్తలు, నాయకులు లోలోపలే మదనపడుతున్నారని చెప్పవచ్చు. పార్టీ కోసం ప్రాణం పెట్టి సైనికుల్లా పని చేసే కార్యకర్తలను నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పట్టించుకోరని, అలాంటి వారిని గుర్తు పెట్టుకొని వారిలో పార్టీలో అవకాశం ఇవ్వాలని కొంత మంది టీడీపీ నాయకులు గుసగుసలాడుతున్నారు. ఎన్నికలు ఏడాది సమయంలో ఏ నాడైనా రావచ్చని, పార్టీ అధిష్టానం ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తే గెలుపుకు దోహదపడుతోందని, ఎన్నికలు రెండు, మూడు నెలల సమయం ముందు అభ్యర్థులను ప్రకటిస్తే పార్టీకే నష్టం జరిగే అవకాశం వుందని కొంత మంది టీడీపీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోటాపోటీగా పార్టీ కార్యక్రమాలు, పార్టీ అధ్యక్షులు, యువనాయకులు వస్తే పోటాపోటీగా ఫ్లెక్సీలు వేస్తూ వర్గపోరుపై మరోమారు నియోజకవర్గంలో చర్చజరిగేలా తమ్ముళ్లు అవకాశం ఇస్తున్నారని ప్రజలు చర్చించుకుంటు న్నారు. టీడీపీ యువ నాయకుడు లోకేష్‌బాబు యువగళం పాదయాత్రతోనైనా వర్గ పోరుకు బ్రేక్ వేసి, ఆదోని టీడీపీ అభ్యర్థిని ప్రకటిస్తారో లేదో చూడాలి మరి.

పాలక ప్రభుత్వాలను సాగనంపుదాం...దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - పత్తికొండ : కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంపన్న వర్గాలకు ఊడిగం చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య విమర్శించారు. మంగళవారం మండలంలోని మండగిరి, జూటూరు, అగ్రహారం గ్రామాలలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార బేరి పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో ఆర్థిక వ్యవస్థ క్షీణించి పోయిందని, నిత్యవసర వస్తువులు, పెట్రోల్ ,డీజిల్ వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై పెనుబారం మోపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక నిరంకుశ బిజెపిని ఇంటికి సాగనంపి,దేశాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, తిమ్మయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఈరన్న, నెట్టికంటయ్య, రవి, నాగరాజు, రాజప్ప, హనుమంతు, నాగేంద్ర, సిపిఎం నాయకులు రమేష్ ,భాష, పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : కేంద్ర బిజెపి ప్రభుత్వం మతోన్మాదతో దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపిని ఇంటికి సాగు నంపు దేశాన్ని రక్షించుకుందాం అంటూ, బిజెపి ప్రజావ్యతిరేక,నిరంకుశ విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి. రామచంద్రయ్య పిలుపునిచ్చారు. సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో 5వ రోజు సాయంకాలం చిన్న కమెల్ ప్రాంతంలో ప్రచార బేరి పాదయాత్ర నిర్వహించి అనంతరం మైదాన ప్రాంతంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. రిపబ్లిక్ మీటింగ్‌కు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం అధికారంలో వచ్చి 9సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పేదల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి అధికారంలోకి రాకముందు ఒక సిలిండర్ గ్యాస్ ధర 450 రూపాయలు ఉంటే అది నేడు 1200రూపాయలకు చేరుకున్నదని 70రూపాయలు ఉన్నటువంటి పెట్రోలు 60 రూపాయలు ఉన్నటువంటి డీజిల్ ఈరోజు వంద రూపాయలు దాటిందని నేడు నిత్యా వసర వస్తువుల ధరలు పేదోడికి అందుబాటులో లేకుండా ధరలు భగభగ మండుతున్నాయన్నారు.సీపీఐ పట్టణ కార్య దర్శి శ్రీ రంగన్న, మంత్రాలయం సీపీఐ నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ ప్రజాసంఘాల నాయకులు బాలరాజు, సత్తన్న,బజారి,జబ్బర్,మల్లికార్జునగౌడ్,కాజా,రవి,నరసింపలుఆచారి,వీరేష్,సుంకన్న, శ్రీనివాసులు, హనుమంతు, శేషయ్య చారి, నరసింహులు, ఇస్మాయిల్, మాభాష, ఎల్లప్ప,అంజని,మక్తర్, పాల్గోన్నారు.

కర్నూలు : బీజేపీకి హటావో దేశ్‌కు బచావో బిజెపిని పారదోలండీ. ఈ దేశాన్ని రక్షించండి అనే నినాదంతో జరుగుతున్న ఈ ప్రచార యాత్ర నగరంలోని 37.41 వ వార్డులు వీకర్ సెక్షన్ ఏరి యాలో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, సీపీఎం పార్టీల నగర కార్యదర్శులు టి.రాముడుల అధ్యక్షతన సభలు జరిగాయి. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యస్.రాధాక్రిష్ణ, సిపియం. జిల్లా నాయకు రాలు యన్. అలివేలు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు మహేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, పురుషోత్తం, సిపియం.నాయకులు, సుదాకరప్ప,జమ్మన్న, యేసు, మద్దిలేటి,జాని. బాస్కర్, రోశయ్య.ఉశేన్ బాషా,గుర్రప్ప, లత, అనసూయ, జయమ్మ, మాణిక్యం పాల్గొన్నారు.

కర్నూలు : మంగళవారం కర్నూలు నగరంలోని నేతాజీ సర్కిల్ నుండి, రోజా వీధి, ప్రకాష్ నగర్, నర్సింహారెడ్డి నగర్, కొత్తపేట తదితర ప్రాంతాలలో వామపక్షాల ఆధ్వర్యంలో మోడీకు హటావో దేశ్కు బచావో అనే నినాదంతో ప్రచార కార్యక్రమం నరసింహ ఆచారి అధ్యక్షతన జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సీపీఐ సీనియర్ నాయకులు మనోహర్, మాణిక్యం సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఏ సుభాన్, ఎం రాజశేఖర్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, మహేష్, సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు అబ్దుల్ దేశాయి, షరిఫ్, నగర కమిటీ సభ్యులు మాబాష,శివ, మద్దిలేటి, పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : సీపీఐ, సీపీఎం జాతీయ సమితి పిలుపులో భాగంగా ఎమ్మిగనూరు మండలంలోని పార్లపల్లె గ్రామంలో ప్రచార బేరి పాదయాత్రను చేపట్టడం జరిగింది సిపిఐ మండల కార్యదర్శి బీటీ చిన్నన్న, సిపిఐ సీనియర్ నాయకులు సత్తన్న,రాజీవ్,తిమ్మ గురుడు, సిపిఎంనాయకులువిజయ్,రాజు,హనుమంతు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో 4,వ రోజు ఎన్టీఆర్ కాలనీలోని ఎల్లమ్మ గుడి వీధిలలో ప్రచార బేరి పాదయాత్ర నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, సిపిఐ నాయకులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలరాజు,మల్లికార్జున గౌడ్,నరసింహులు, కాజా, దాదావలి,సుంకన్న, రమేష్, అంజి, మాణిక్యం, సిపిఎం నాయకులు అబ్దుల్లా,కృష్ణ, రాముడు, పాల్గొన్నారు.

కోడుమూరు : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపుదాం- దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ మండల కార్యదర్శి రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి జిపి ఈరన్నలు అన్నారు. మంగళవారం సీపీఐ ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక మాలవీధి,శాంతినగర్ లలో ప్రచారబేరి పాదయాత్ర నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రాముడు,మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు గడ్డం నాగరాజు,పెద్దయ్య, వాసు,ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు ఓబులేసు, హమాలి సంఘం నాయకులు సుంకన్న,నాగరాజు, ప్రజానాట్యం మండలి నాయకులు మద్దూరు రాముడు,చేనేత సంఘం నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : వైసీపీ,బిజెపి ప్రభుత్వాలను తరిమి కొట్టేందుకు ప్రజలు చైతన్యవంతం కావాలని సీపీఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్ సూచించారు. మంగళవారం మండలంలోని ఆరెకల్,బైచిగేరి, ధనాపురం ,నాగనాతన హల్లి, నారాయణపురం,చాగి గ్రామా లలో ప్రచారబేరి నిర్వహించారు. కార్యదర్శి అంజిత్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు రమేష్ సిపిఎం నాయకులుతిక్కప్ప పాల్గొన్నారు.

మంత్రాలయం : మతోన్మాద బిజెపిని సాధానంపుదామని దేశాన్ని కాపాడుకుందాం అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రాలయం మండల కేంద్రంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా జయరాజు సీపీఐ మండల నాయకులు లక్ష్మణ్ కలిసి కరపత్ర ప్రచారం నిర్వహించారు. సీపీఎం నాయకులు అనిల్ కుమార్ ప్రాణేష్ పాల్గొన్నారు.

భూగర్భ జలాలపై అవగాహన

విశాలాంధ్ర - వెల్దుర్తి / వెల్దుర్తి రూరల్ : నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు క్రింద ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెల్దుర్తి మండలము కర్నూల్ జిల్లా నందు గల భూగర్భ జల, జల గణన శాఖ వారు భూగర్భ జలాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రైతులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమంను విజయవంతము చేశారు. ఈ కార్యక్రమంలో యం.శ్రీనివాస్ రావు, జిల్లా భూగర్భ జల అధికారి, సి. పోతులయ్య , అసిస్టెంట్ డైరెక్టర్ సలీం ,అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ,డ్వామా జి. వెంకట్రామి రెడ్డి రిటైర్డ్ ఉపసంచాలకులు యం. శైలజ సర్పంచ్, వెల్దుర్తి కుమారి. జ్యోతిశ్రీ జియాలజిస్టు ఏ.ఈ, భూగర్భ జల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండిగిరి మేజర్ పంచాయతీ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులు వార్షికోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా కొనసాగించారు.సరస్వతి పూజా కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు మహదేవప్ప చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాదేవప్ప మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవడం మంచిదని తెలియజేశారు. విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి సబ్జెక్టును అర్థం చేసుకుని చదవాలని కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ పుస్తకాలు చదవాలన్నారు.మనసుంచి చదివినప్పుడే ఎంతటి సబ్జెక్ట్ అయినా అలవోకగా నేర్చుకోగలుగుతారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా మిలుగుతూ దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి,ప్రభాకర్ రెడ్డి, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ : రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో రెవెన్యూ కార్మిక సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్డీవో మోహన్ దాస్‌కు వినతి పత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో 5 మండలాలతో పాటు, ఆలూరు నియోజకవర్గ పరిధిలో ఆస్పరి, దేవనకొండ, మండలాలు రెవెన్యూ డివిజన్ కేంద్రంకు సంబంధించి అసంఘటిత రంగ కార్మికులు 20వేల నుండి 30వేల మంది వరకు కార్మికులు పనిచేస్తున్నారని, తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కార్మిక సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, పెయింటింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిమ్మన్న, ఆదినారాయణ, నాయకులు నాగరాజు,రంగన్న,భీమా,శ్రీనివాసులు,బాలు,రవికుమార్,రఫీ, విజయ్, పాల్గొన్నారు.

గ్రామాభివృద్దే వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర - కోసిగి : మేజర్ గ్రామ పంచాయతీ కోసిగిలో గత దశాబ్దాలుగా పార్టీలకు అతీతంగా అభివృద్ధికి నోచుకోని వీధుల్లో సైతం రోడ్ల నిర్మాణం,త్రాగునీటి కొళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే కుటుంబం రాంపురం రెడ్డి సోదరులదని మండల ఇంచార్జీ మురళీ మోహన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే శ్రీ వై.బాల నాగిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కోండగేని వీధి, నాగన్న కట్ట వీధి నందు త్రాగునీటి కోసం పంచాయతీ నిధులు 3లక్షల రూపాయలతో పైప్ లైన్ ద్వారా మంచి నీటిని అందించే కార్యక్రమంకు మేజర్ గ్రామ సర్పంచ్ కుమారి అయ్యమ్మతో కలిసి ముఖ్య అతిథిగా మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నా రు.ఎంపీపీ ఈరన్న,మండల కన్వీనర్ బెట్టనగౌడ్, నాడిగేని నాగరాజు, మాణిక్యరాజు,మంగమ్మ,బుళ్ళి నరసింహులు, కాంట్రాక్ట్ నాగరాజు,రాజేష్, నాడిగేనిరాముడు,సుల్తాన్,అంజి పాల్గొన్నారు.

అభిమాన సంద్రంలో యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - దేవనకొండ : అభిమానులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడంతో సూర్యప్రతాపాని కూడా లెక్కచేయకుండా అభిమానం సద్రంలో యువగళం పాదయాత్ర టీడీపి జాతీయప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ కోనసాగించారు. మండల పరిధిలోని పల్లెదొడ్డి నుండి పాదయాత్ర74వ రోజు కోనసాగింది. గద్దెరాళ్ళ గ్రామంలో శ్రీమారెమ్మవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని అమ్మవారి మొక్కుకోవడం జరిగింది. అనంతరం వేలాది కార్యకర్తల నడుమ దేవనకొండకు చెరుకొంది.టర్నింగ్ నుండి కుంకనూరు క్రాస్ ,అలారుదిన్నె బస్టాండ్ నుండి వలగొండ సమీపంలో మద్యాహ్నం చెరుకొంది. సూర్యప్రతాపానికుడా లెక్కచెయకుండా లోకేష్ పాదయాత్ర కొనసాగించడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆలూరు ఇంచార్జీ కోట్ల,సుజాతమ్మ,పత్తికండ ఇంచార్జీ కెఈ శ్యాంబాబు, మండల కన్వీనర్‌విజయభాస్కర్‌గౌడ్,బడిగింజలంగన్న,సుభాన్ ఉన్నారు.

ఖురాన్ షరీఫ్ పంపిణీ

విశాలాంధ్ర - పత్తికొండ : రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ముస్లిం వీధికి చెందిన 300 మంది ముస్లింలకు మంగళవారం ముస్లిం హెల్ప్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో ఖురాన్ షరీఫ్ పంపిణీ చేశారు. పెళ్లి కానుక కింద నలుగురికి మూడు వేల రూపాయలు చొప్పున నగదును అందజేశారు. ముస్లిం హెల్ప్ సొసైటీ అధ్యక్షులు మీరా హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రఫీ, మత పెద్దలు ఫరూక్ ఆసిఫ్, మహబూబ్ బాషా, హెల్ప్ సొసైటీ సభ్యులు రఫీ, ఫక్రుద్దీన్, హుస్సేన్, జిలాన్, బీసీ సంఘం నాయకులు శ్రీనివాసులు, సింగం శ్రీను పాల్గొన్నారు.